# 34

# ప్రభువు యొక్క విమోచన

## (యెషయా 36; 37)

36 మరియు 37 అధ్యాయాల్లో హిజ్కియా యొక్క నమ్మకత్వం గురించి మరియు యెరూషలేమును అష్షూరీయుల హస్తాల్లోనుండి దేవుడు కాపాడడాన్ని గూర్చిన చరిత్రవున్నది.

### అష్షూరు బెదరింపులు (36:1–20)

#### సన్హెరీబు యూదాపై దండెత్తుట (36:1–3)

> హిజ్కియా రాజుయొక్క పదునాలుగవ సంవత్సరమున అష్షూరురాజైన సన్హెరీబు యూదా దేశములోని ప్రాకారముగల పట్టణములన్నిటిమీదికి వచ్చి వాటిని పట్టుకొనెను. అంతట అష్షూరు రాజు రబ్షాకేను లాకీషు పట్టణమునుండి యెరూషలేమునందున్న రాజైన హిజ్కియా మీదికి బహు గొప్ప సేనతో పంపెను. వారు చాకిరేవు మార్గమందున్న మెరకకొలను కాలువయొద్ద ప్రవేశింపగా హిల్కీయా కుమారుడును రాజు గృహనిర్వాహకుడును నైన ఎల్యాకీమును శాస్త్రియగు షెబ్నాయును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడగు యోవాహును వారియొద్దకు పోయిరి.

"హిజ్కియా రాజుయొక్క పదునాలుగవ సంవత్సరమున" (1 వచనం) ఇది క్రీ.పూ. 701 సంవత్సరంలో సన్హెరీబు యూదాపై దండెత్తినాడు అనేదాన్ని స్పష్టం చేస్తుంది.[1] 1:1లోని వివరణ ప్రకారం యెషయా యొక్క ప్రవచన కాలంలో పరిపాలించిన రాజుల్లో చిట్టచివరివాడు హిజ్కియా అని ప్రస్తావించబడింది. అతని పేరు ప్రస్తావించబడడమే గాక 36:1–39:8వ చారిత్రాత్మక ప్రతుల్లో కనబడుతుంది.

యెషయా నమోదు చేసిన వివరాలు చూస్తే అతడేమని వ్రాశాడంటే "అష్షూరు రాజైన సన్హెరీబు యూదాలోని ప్రాకారములుగల పట్టణాలపైబడి వాటిని తన హస్తగతం చేసుకున్నాడు." బహుశ ఈ దండయాత్రల గురించి అష్షూరు రాజుల చరిత్ర గ్రంథప్రతుల్లో నమోదు చేయబడియుండచ్చు. సన్హెరీబు బహుగా అతిశయించినాడు ఎలా అంటే, "యూదుడైన హిజ్కియా నా కాడి క్రిందకు రాలేదు. నేనైతే అతని బలమైన దుర్గములనబడిన 46 పట్టణాలను పట్టుకున్నాను. ప్రాకారములు కలిగిన కోటలను సైతం పట్టుకున్నాను అంతేకాదు ఆ చివరల్లో ఉన్న చిన్నచిన్న గ్రామాలను సైతం జయించాను."[2] 2 రాజులు 18:14–16 ప్రకారం, సన్హెరీబు సేనలను ఉపసంహరించుకుంటాడన్న నిరీక్షణతో హిజ్కియా సన్హెరీబుకు పెద్దపెద్ద మొత్తాల్లో కప్పాన్ని చెల్లించాడు. అయినప్పటికి సన్హెరీబు కళ్ళు మాత్రం యెరూషలేంపైనే దాన్నెలా ఆక్రమించుకోవాలన్నదే అతని వాంఛ.

"అంతట అష్షూరు రాజు రబ్షాకేను లాకీషు పట్టణమునుండి యెరూషలేమునందున్న రాజైన హిజ్కియా మీదికి బహు గొప్ప సేనతో పంపెను" (2ఎ వచనం). యెరూషలేముకు

ముప్పయి మైళ్ళ దూరంలో దక్షిణంగా కొండల దిగువున లాకీషు అనునటువంటి యూదయ ప్రధానమైన పట్టణం ఉన్నది, అది అష్షూరీయుల ద్వారా ధ్వంసంగావించబడినది. ఎంతో అత్యంత విలువగల్గిన అలబాస్టర్ పరికరాలు నీనెవేలో ఉన్న సన్హెరీబు రాజ మందిరంలో పురావస్తు త్రవ్వకాల్లో బయటపడినవి. వీటిని బ్రిటీష్ రాజ్యములో ప్రదర్శనార్థం పెట్టబడ్డాయి. అవి ఆ పట్టణం ముట్టడింపబడి ధ్వంసం చేయబడిందనడానికి నిదర్శనంగా ఉన్నాయి. ఈ పట్టణం ఎంత ఓటమినెదుర్కొన్నదో ఎంత భయంకరంగా ధ్వంసం చేయబడిందో అక్కడ జరిగిన త్రవ్వకాలే స్పష్టం చేస్తున్నాయి.

"రబ్షాకే" అనునది మిలిటరీ నామకరణమేగాని వ్యక్తి పేరు మాత్రం కాదు. 2 రాజులు 18:17లో రబ్షాకేతో పాటు మరిద్దరు అధికారులు ప్రస్తావించబడినారు. యెషయా ఒక అధికారిని వేరు చేశాడు. ఎందుకంటే అతడు ఈ గుంపుకు ప్రత్యర్థి మరియు హెబ్రీ భాష మాట్లాడేవాడు కాబట్టి.

అతడు కోనేరుకు దిగువ భాగాన నిల్చుండి రాజమార్గంవైపు ఉన్న భూభాగం సమీపించాడు (2బి వచనం). దేవుని నమ్ముకొనవలసిందిగా రాజైన ఆహాజును యెషయా బ్రతిమాలిన స్థలం యిదే (యెషయా 7:3 చూడు). ఈ కోనేరులన్నియు యెరూషలేముకు దక్షిణంగా నిలిచి పట్టణమంతటికి నీటి సరఫరా చేస్తుంటాయి.

రబ్షాకే సంధి సమకూర్చుకోవడంలో అతనితో మాట్లడ్డానికి హిజ్కియా ఈ ముగ్గురు అధికారులను పింపియున్నాడు (3 వచనం). షెబ్నా వీరిలో ఒకడుగా ఉన్నాడు. అతడు తన విధినిర్వహణలో విఫలమైనందుకు అతన్ని యెషయా గద్దించాడు (22:15-21). యిప్పటికల్లా అతడు రాజ గృహనిర్వాహకత్వంన్నుండి తొలగింపబడినాడు, ఎల్యాకీము ఆ స్థానాన్ని పొందియున్నాడు.

## రబ్షాకే యొక్క అతిశయము (36:4-10)

> అప్పుడు రబ్షాకే వారితో ఇట్లనెను - ఈ మాట హిజ్కియాతో తెలియజెప్పుడి - మహారాజైన అష్షూరురాజు సెలవిచ్చినదేమనగా - నీవీలాగు చెప్పవలెను. నీవు నమ్ముకొను ఈ ఆశ్రయాస్పదుడు ఏపాటి ప్రయోజనకారి? యుద్ధవిషయములో నీ యోచనయు నీ బలమును వట్టిమాటలే. ఎవని నమ్ముకొని నామీద తిరుగుబాటు చేయుచున్నావు? నలిగిన రెల్లువంటి యీ ఐగుప్తును నీవు నమ్ముకొనుచున్నావు గదా; ఒకడు దానిమీద ఆనుకొన్నయెడల అది వాని చేతికి గుచ్చుకొని దూసిపోవును. ఐగుప్తురాజైన ఫరో అతని నమ్ముకొనువారికందరికి అట్టివాడే. మా దేవుడైన యెహోవాను మేము నమ్ముకొనుచున్నామని మీరు నాతో చెప్పెదరేమో సరే; యెరూషలేమందున్న యీ బలిపీఠమునొద్ద మాత్రమే మీరు నమస్కారము చేయవలెనని యూదావారికిని యెరూషలేమువారికిని ఆజ్ఞ ఇచ్చి, హిజ్కియా యెవని ఉన్నత స్థలములను బలిపీఠములను పడగొట్టెనో ఆయనేగదా యెహోవా. కావున చిత్తగించి అష్షూరు రాజైన నా యేలినవానితో పందెమువేయుము; రెండు వేల గుఱ్ఱములమీద రౌతులను ఎక్కించుటకు నీకు శక్తి యున్నయెడల నేను వాటిని నీకిచ్చెదను. లేనియెడల నా యజమానుని సేవకులలో అత్యల్పుడైన అధిపతియగు ఒకని నీవేలాగు ఎదురింతువు? రథములను రౌతులను పంపునని ఐగుప్తురాజును నీవు ఆశ్రయించుకొంటివే. యెహోవా సెలవు నొందకయే యీ దేశమును పాడుచేయుటకు నేను వచ్చితినా? లేదు - ఆ దేశముమీదికి పోయి దాని పాడుచేయుమని యెహోవా నాకు ఆజ్ఞ ఇచ్చెను అని చెప్పెను.

Edward J. Young గారి పరిశీలనలో "రబ్షాకేలో బహు మూఢత్వం దాగియున్నది"[3] అని గ్రహించనగును. ఆ నాయకుని గురించిన బిరుదు ప్రస్తావిస్తు రాయబారి "అష్షూరు యొక్క గొప్పరాజు" అంటూ గొప్పగా చెబుతూ హిజ్కియాకు మాత్రం ఆ రాజబిరుదు యివ్వకుండ మానుకున్నాడు (4 వచనం).

గౌరవమర్యాదలు అష్షూరు అధికారితో లోపించనప్పటికి, సంధి సంప్రదింపులు చేయడంలో మాత్రమెంతో నైపుణ్యంగలవాడని తేటతెల్లమయింది. "నీలోవున్న నమ్మకం ఏమిటి?" అని అడిగినాడు (4బి వచనం). "ఇప్పుడు నీవెవని మీద ఆధారపడుచున్నావు" (5 వచనం) అని ప్రశ్నించుచూ ఎలాంటి షరతులేకుండ రాజుకు లొంగిపోవలసిందిగా యూదాను బ్రతిమాలినాడు. "ఆధారపడుట" అనేది అతని సందేశం యొక్క ప్రాముఖ్యమైన ఉద్దేశం ఇక్కడ హెబ్రీ మూలపదం *batach*[4] అనుదాట్లో నమ్మకం మరియు కాపుదల యిమిడి యున్నాయి. దేవుని ప్రజలు నిజంగా ఆయన యెడల నమ్మకం కనబరుస్తారు; "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు" (ఎఫెసీయులకు 3:20).

యూదా యొక్క విదేశీ విధానం చూచి రబ్షాకే విస్తుపోయినాడు. ఐగుప్తు మీద ఆధారపడి సహాయం కోరవద్దని యూదాకు సలహాలు యివ్వవలసిందిగా దేవుడు యెషయా ద్వారా కబురంపాడు (20:5; 30:1–7). ఎవరైతే ఫరోమీద ఆధారపడినారో వారికి కేవలం బాధ వేదన మాత్రమే మిగిలాయి అంటున్నాడు ఆ రాయబారి (6 వచనం). మతపరమైన సంస్కరణల్లో ఒక భాగంగా హిజ్కియా "ఉన్నత స్థలములను … విగ్రములను" పడగొట్టడం గురించి అతనికి బాగా తెలిసియున్నది (7 వచనం; 2 రాజులు 18:4, 5 చూడుము). ఏమైనప్పటికి, ఈ కార్యాలను గురించిన కారణాన్ని అతడు తప్పుగా వక్రీకరించాడు, వాస్తవానికి అది వారు అనుకరిస్తున్న మతపరమైన తప్పుడు విధానం. అక్కడ అన్యజనులు అనేకులైన దేవతలను పూజించేవారు అంతకంటె "భయంకరమైన పాపమొకటి లేదు సుమా."[5]

రబ్షాకే యూదా ప్రతినిధులకు, "ఒకవేళ మీరు గుఱ్ఱపు స్వారీ చేయగల సమర్థులను గనుక ఉన్నట్టయితే రెండువేల గుఱ్ఱాలను యిస్తానన్నాడు" (8 వచనం). హిజ్కియా సైన్యం యొక్క బలహీనతను గురించి అతడు మరియు యూదయ అధికారులకు బాగుగా తెలియును. "సన్హెరీబు అధికారులతో ఏ ఒకని పనికిమాలిన సేవకుని ముందుకూడ నిలబడలేని బలహీనులు వారంటూ మహా అతిశయించాడతడు" (9 వచనం).

రబ్షాకే యొక్క మొదటి ప్రసంగంలో అతడు యెరూషలేము యొక్క పతనాన్ని గురించి మరియు "అది దేవుని నిర్ణయం మేరకు" (10 వచనం). "అష్షూరు వారు సంధి ఏర్పాటు కోసం రాలేదు. అందుచేత అతను యెరూషలేము బలమును నాశనం చేయుటకు వచ్చాడు."[6]

**ప్రజల విన్నపము (36:11, 12)**

అరామీయుల భాషలో మాట్లాడవలసిందిగా రబ్షాకేను హిజ్కియా యొక్క అధికారులు కోరినారు:

> ఎల్యాకీము షెబ్నా యోవాహు అనువారు – చిత్తగించుము నీ దాసులమైన మాకు సిరియా భాష తెలియును గనుక దానితో మాటలాడుము, ప్రాకారముమీదనున్న ప్రజల వినికిడిలో యూదుల భాషతో మాటలాడకుమని రబ్షాకేతో అనగా రబ్షాకే – ఈ మాటలు

> చెప్పుటకై నా యజమానుడు నీ యజమానియొద్దకును నీయొద్దకును నన్ను పంపెనా? తమ మలమును తినునట్లును తమ మూత్రమును త్రాగునట్లును మీతోకూడ ప్రాకారముమీద ఉన్న వారియొద్దకు నన్ను పంపెను గదా?

అష్షూరీయుల కాలంలో ఆరామీయుల భాష (11 వచనం) బాగుగా అధికారిక భాషగా అంతరాష్ట్రీయ సంప్రదింపులకు యున్నది. ఇది అష్షూరు భాషకంటె వ్రాయడానికికెంతో సులువుగావుంటుంది. ఇది సిరియునుల భాష. దీన్ని అక్షర సముదాయంగా వ్రాయడం జరిగుతుంది. కాబట్టి, అష్షూరు వారు తమ ప్రజలను సూటిపోటు మాటలతో తూలనాడడం హిజ్కియా రాయబారులకు యిష్టం లేదు. రబ్షాకు వారి విన్నపాలను పెడచెవిని పెట్టియున్నాడు. పట్టణ ప్రాకారపు గోడలను ఎక్కినవారిని భయకంపితులు చేస్తూ ఎక్కడాలేని ఉత్కంఠను కలిగించేలా ఆయన మాటలు ఉన్నందున అతని మనస్సులోని అభిప్రాయాన్ని తెలుసుకొనవలెనని రబ్షాకే యొక్క అభీష్టం.

## రబ్షాకే రెండవ ఉపన్యాసం (36:13-20)

> గొప్ప శబ్దముతో యూదాభాషతో ఇట్లనెను – మహా రాజైన అష్షూరురాజు సెలవిచ్చిన మాటలు వినుడి. రాజు సెలవిచ్చునదేమనగా – హిజ్కియాచేత మోసపోకుడి; మిమ్మును విడిపింప శక్తి వానికి చాలదు. యెహోవాను బట్టి మిమ్మును నమ్మించి – యెహోవా మనలను విడిపించును; ఈ పట్టణము అష్షూరు రాజు చేతిలో చిక్కక పోవునని హిజ్కియా చెప్పుచున్నాడే. హిజ్కియా చెప్పిన మాట మీరంగీకరింపవలదు; అష్షూరురాజు సెలవిచ్చునదేమనగా నాతో సంధి చేసికొని నాయొద్దకు మీరు బయటికి వచ్చినయెడల మీలో ప్రతి మనిషి తన ద్రాక్షచెట్టు ఫలమును తన అంజూరపు చెట్టు ఫలమును తినుచు తన బావి నీళ్లు త్రాగుచునుందును. అటుపిమ్మట మీరు చావక బ్రదుకునట్లుగా నేను వచ్చి మీ దేశమువంటి దేశమునకును, అనగా గోధుమలును ద్రాక్షారసమును గల దేశమునకును ఆహారమును ద్రాక్షచెట్లునుగల దేశమునకును మిమ్మును తీసికొనిపోదును; యెహోవా మిమ్మును విడిపించునని చెప్పి హిజ్కియా మిమ్మును మోసపుచ్చుచున్నాడు. ఆయా జనముల దేవతలలో ఏదైనను తన దేశమును అష్షూరురాజు చేతిలోనుండి విడిపించెనా? హమాతు దేవతలేమాయెను? అర్పాదు దేవతలేమాయెను? సెపర్వయీము దేవతలేమాయెను? షోమ్రోను దేశపు దేవత నా చేతిలోనుండి షోమ్రోనును విడిపించెనా? యెహోవా నా చేతిలోనుండి యెరూషలేమును విడిపించుననుటకు ఈ దేశముల దేవతలలో ఏదైనను తన దేశమును నా చేతిలోనుండి విడిపించినది కలదా? అని చెప్పెను.

ఈ రెండవ ఉపన్యాసం యొక్క ప్రధానాంశం (13 వచనం) "విమోచన" (*natsal*) అనే దాని చుట్టూ పరిభ్రమిస్తుంది. ఈ పదం 14 నుండి 20 వచనాల వరకు ఏడుమార్లు వాడబడింది. యూదయాలో ప్రకటించబడింది. రాజుగాని, దేవుడుగాని యూదాను విమోచింపలేదని అష్షూరు ప్రత్యర్థి చెబుతున్నాడు. చూచారా అతడు హిజ్కియాను "రాజు" అని పిలువనే పిలువలేదు.

ఒక అధికారి చెరను ఎంతో శాంతియుతంగా, ఆహ్లాదకరంగా చిత్రీకరిస్తున్నాడు (16, 17 వచనాలు). ఓటమినెదుర్కొన్న దేశాలు ఎంత నీచంగా చూడబడ్డాయో అన్న వివరణ లను అష్షూరీయుల చరిత్ర గ్రంథాల్లో లిఖించబడ్డాయి. హిజ్కియా దేవుని నమ్ముకొనిన ప్రజలను ఎలా తప్పుదోవ పట్టిస్తున్నాడో అంటూ సన్హెరీబు యొక్క ప్రతినిధి నిందిస్తున్నాడు

(18 వచనం).

అన్యులైనవారు వారివారి జయాపజయాలను వారి దేవుళ్ళ శక్తికి ఆపాదించేవారు. ఏ దేశమైనా ఓటమినెదుర్కొంటే వారు వారి దేవుళ్ళ బలహీనత కారణమని భావించేవారు. 19వ వచనంలోపేర్కొనబడిన పట్టణాలు నాశనం చేయబడినవి కాబట్టి. రబ్షాకేకు మాత్రం ఈ దేవుడు తనకున్న దేవుళ్ళలో ఒకడు మాత్రమే. John N. Oswalt గారు మాత్రం రబ్షాకే "ఉపన్యాసం అంతయు [20 వచనం]లో సంక్షిప్తంగా నమోదు చేయబడిందని చెబుతున్నాడు.' '[7] "యెహోవా నా చేతిలోనుండి యెరూషలేమును విడిపించుటకు ఈ దేశముల దేవతలలో ఏదైనను తన దేశమును నా చేతిలోనుండి విడిపించినది కలదా?"

## హిజ్కియా యొక్క స్పందన: "ఒక ప్రార్థన చేస్తున్నాడు" (36:21-37:4)

> అయితే – అతనికి ప్రత్యుత్తరమియ్యవద్దని రాజు సెలవిచ్చియుండుటచేత వారెంత మాత్రమును ప్రత్యుత్తరమియ్యక ఊరకొనిరి. గృహనిర్వాహకుడును హిల్కీయా కుమారుడునైన ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నాయును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడగు యోవాహును బట్టలు చింపుకొని హిజ్కియాయొద్దకు వచ్చి రబ్షాకే పలికిన మాటలన్నియు తెలియజెప్పిరి.

"అయితే – అతనికి ప్రత్యుత్తరమియ్యవద్దని రాజు సెలవిచ్చి ఉండుటచేత వారెంత మాత్రమును ప్రత్యుత్తరమియ్యక ఊరకొనిరి" (21 వచనం). గోడమీద ఉన్న ప్రజలు ఏమి చల్లించలేదు, వారు మౌనంగా ఉండిరి. ప్రజలతోను వారి రాజుతోను పొత్తు కుదిరించుకోవడంలో రబ్షాకే పూర్తిగా విఫలమైనాడు. ఎలాగైనా ఆ సమయం ఎంతో క్లిష్టమైన సమయం అని చెప్పవచ్చు. ప్రజలు మరియు రాయబారులు సైతం నోరు మొదపలేక దుఃఖిస్తున్నారు (22 వచనం).

> హిజ్కియా విని తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని యెహోవా మందిరమునకుపోయి గృహనిర్వాహకుడగు ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నాను, యాజకులలో పెద్దలను, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా యొద్దకు పంపెను. వీరు గోనెపట్ట కట్టుకొనినవారై అతనియొద్దకు వచ్చి అతనితో ఇట్లనిరి – హిజ్కియా సెలవిచ్చునదేమనగా – ఈ దినము శ్రమయు శిక్షయు దూషణయు గల దినము, పిల్లలు పుట్టవచ్చిరి గాని కనుటకు శక్తి చాలదు. జీవముగల దేవుని దూషించుటకై అష్షూరురాజైన తన యజమానునిచేత పంపబడిన రబ్షాకే పలికిన మాటలు నీ దేవుడైన యెహోవా ఒకవేళ ఆలకించి, నీ దేవుడైన యెహోవాకు వినబడియున్న ఆ మాటలనుబట్టి ఆయన అష్షూరురాజును గద్దించునేమో. కాబట్టి నిలిచిన శేషముకొరకు నీవు హెచ్చుగా ప్రార్థనచేయుము.

రబ్షాకే యొక్క కఠిన కార్యాలను హిజ్కియా పశ్చాత్తాపంతోను ప్రార్థనలోను ఎదుర్కొన్నాడు (1 వచనం). అతడు తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకునుటయే పశ్చాత్తాపానికి సూచనయై ఉన్నది. అతడు "దేవుని మందిరములోనికి వెళ్ళి" విమోచన నిమిత్తమై ప్రార్థించాడు.

తర్వాత యెషయా వద్దకు ప్రజల నాయకులను పంపి అతడు వారికోసం ప్రార్థించవలసిందిగా విజ్ఞప్తి చేశాడు (2, 3 వచనాలు). అతడొక వాస్తవాన్ని ఒప్పుకొంటూ యిలా అన్నాడు, "పాపపు ఒప్పుకోలు ఎప్పుడు కూడ సహాయంకోసం అర్థిస్తుంది." ప్రజలకోసం

ప్రార్థించమంటూ ఒక రాజు యెషయాను కోరడం ఒక గొప్ప విషయమే. అతడు తన వ్యక్తిగత క్షేమము పట్ల శ్రద్ధచూపలేదు గాని ప్రజల అత్యవసర క్షేమంపట్ల శ్రద్ధచూపించాడు.

రబ్షాకే మరియు అష్షూరీయుల రాజు "జీవముగల దేవుని" నామాన్ని దూషణపాలు చేశారు (4 వచనం). హిజ్కియా అతని తండ్రి ఆహాజు ప్రవర్తనకు అతని ప్రవర్తనకు పోల్చిచూస్తున్నట్లయితే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకంటే అతని తండ్రి దేవుని యొక్క సహాయాన్ని కోరనే కోరలేదు (7:2–13). "మిగిలిన శేషము" అనగా సన్హెరీబు యూదాలోని ప్రధానమైన పట్టణాలను నాశనం చేసిన తర్వాత మిగిలినవారు అని అర్థం.

## ప్రభువు యొక్క మొదటి నిశ్చయత: "భయపడవద్దు" (37:5–13)

### హిజ్కియాకు యెషయా సందేశము (37:5–7)

> రాజైన హిజ్కియా సేవకులు యెషయాయొద్దకు రాగా యెషయా వారితో ఇట్లనెను – మీ యజమానునికి ఈ మాట తెలియజేయుడి; యెహోవా సెలవిచ్చునదేమనగా – అష్షూరురాజు సేవకులు నన్ను దూషింపగా నీవు వినిన మాటలకు భయపడవద్దు. అతనిలో ఒక ఆత్మను నేను పుట్టింతును; వదంతి విని తన దేశమునకు వెళ్లిపోవును. అతని దేశమందు ఖడ్గముచేత అతనిని కూలజేయుదును.

రాజ సేవకులు యెషయా వద్దకు వెళ్ళినప్పుడు "భయపడవద్దు" అంటూ ధైర్యాన్నిచ్చాడు (5, 6 వచనాలు; చూడు 7:4). ప్రభువును నమ్ముకొనియుండుటవలన ఉత్కంటం, భయం యిట్టే తొలగిపోతుంది (యెషయా 36:4బి, 5 చూడు). భయం అనేది పక్షవాయువంటి చెడ్డది. "ప్రభువుకే భయపడవలసిందిగా" ప్రజలను యెషయా అర్థించాడు. ఆయన్నే గౌరవించి, ఘనపర్చవలెనని నచ్చజెప్పాడు.[8]

యెరూషలేమును నాశనం చేయాలి అన్న తన వాంఛతో విఫలమై సన్హెరీబు అష్షూరుకు తిరిగివచ్చాడు (7ఎ వచనం). యెషయా ప్రవచనం నెరవేరింది అనడానికి సూచనగా ఇరువది సంవత్సరాల తర్వాత అతడు సంహరించబడతాడు (7బి వచనం).

### అష్షూరు యొక్క తదుపరి సందేశం (37:8–13)

> అష్షూరురాజు లాకీషు పట్టణమును విడిచి వెళ్లి లిబ్నా మీద యుద్ధము చేయుచుండగా రబ్షాకే పోయి అతని కలిసికొనెను. అంతట కూషురాజైన తిర్హాకా తన మీద యుద్ధముచేయుటకు వచ్చెనని అష్షూరు రాజునకు వినబడినప్పుడు అతడు హిజ్కియాయొద్దకు దూతలను పంపి యీలాగు ఆజ్ఞ ఇచ్చెను – యూదా రాజగు హిజ్కియాతో ఈలాగు చెప్పుడి – యెరూషలేము అష్షూరురాజు చేతికి అప్పగింపబడదని చెప్పి నీవు నమ్ముకొనియున్న నీ దేవునిచేత మోసపోకుము. అష్షూరు రాజులు సకలదేశములను బొత్తిగా నశింపజేసిన సంగతి నీకు వినబడినది గదా; నీవు మాత్రము తప్పించుకొందువా? నా పితరులు నిర్మూలముచేసిన గోజానువారు గాని హారానువారు గాని రెజెపులు గాని తెలశ్శారులోనుండిన ఏదెనీయులు గాని తమ దేవతల సహాయమువలన తప్పించుకొనిరా? హమాతు రాజు ఏమాయెను? అర్పాదురాజును సెపర్వయీము హేన ఇవ్వా అను పట్టణముల రాజులును ఏమైరి? అని వ్రాసిరి.

అనుకొన్న రీతిగానే అష్షూరు యొక్క ప్రతినిధి వెళ్ళగానే “లాకీషు” (8 వచనం) లొంగిపోయాడు. యూదా యొక్క ప్రాకారముల గొప్ప పట్టణములలోకెల్లా గొప్ప పట్టణమైన “లిబ్నా” లాకీషుకు పదకొండుమైళ్ళ దూరంలో తూర్పువైపు ఉన్నది.

“కూషురాజైన తిర్హాకా” (9 వచనం) ఇతడు ఐగుప్తులోని ఇతియోఫియ ఇరువదియైదవ వంశమునకు సంబంధించిన ఫరో.[9] ఇతడు తనతో పోరాటానికి దిగుతున్నాడని సన్హెరీబు విన్నప్పుడు హిజ్కియా తనకు లొంగిపోవునట్లు మరెక్కువగా ప్రయత్నించాడు. హిజ్కియాకు సందేశం యిలా పంపించాడు: “నీ దేవునిచేత మోసపోకుము” (10 వచనం).

ఇక్కడేమని అర్థమవుచున్నదంటే, గతంలో అష్షూరీయులు నాశనం చేసిన ప్రధాన పట్టణాలకు దేశాలకు సంబంధించిన దేవుళ్ళలాంటి వాడేనని యెహోవాను గురించి రాజు అనుకొనట్టు విధితమవుతుంది (12 వచనం). ఆ తర్వాత, అతడు వారు నాశనంచేసిన పట్టణాల గురించిన జాబితాను యిస్తున్నాడు (13 వచనం).

## హిజ్కియా యొక్క ప్రార్థన (37:14-20)

> హిజ్కియా దూతలచేతిలోనుండి ఆ ఉత్తరము తీసికొని చదివి యెహోవా మందిరములోనికి పోయి యెహోవా సన్నిధిని దాని విప్పి పరచి. యెహోవా సన్నిధిని ఇట్లని ప్రార్థనచేసెను - యెహోవా, కెరూబుల మధ్యను నివసించుచున్న ఇశ్రాయేలీయుల దేవా, భూమ్యాకాశములను కలుగజేసిన అద్వితీయ దేవా, నీవు లోకమందున్న సకల రాజ్యములకు దేవుడవై యున్నావు. సైన్యముల కధిపతివగు యెహోవా, చెవి యొగ్గి ఆలకించుము; యెహోవా, కన్నులు తెరచి దృష్టించుము; జీవము గల దేవుడవైన నిన్ను దూషించుటకై సన్హెరీబు పంపిన వాని మాటలను చెవినిబెట్టుము. యెహోవా, అష్షూరు రాజులు ఆ జనములను వారి దేశములను పాడుచేసి, వారి దేవతలను అగ్నిలో వేసినది నిజమే. ఆ రాజ్యముల దేవతలు నిజమైన దేవుడు కాక మనుష్యులచేత చేయబడిన కఱ్ఱలు రాళ్లు గాని దేవతలు కావు గనుక వారు వారిని నిర్మూలముచేసిరి. యెహోవా, లోకమందున్న నీవే నిజముగా నీవే అద్వితీయ దేవుడవైన యెహోవావని సమస్త జనులు తెలిసికొనునట్లు అతని చేతిలోనుండి మమ్మును రక్షించుము.

అష్షూరు రాజుయొక్క కోరికలను వ్రాతపూర్వకంగాను, వాక్యంద్వారాను అందించ బడినాయి. హిజ్కియా “ఆ ఉత్తరమును తీసికొని” (14 వచనం) మరియు “యెహోవా మందిరములోనికి పోయెను” మందిరము అనగా దేవుడు ప్రజల మధ్య నివసించు స్థలం అని అర్థం. “యెహోవా సన్నిధిని దాని విప్పి పరచి” అనగా విమోచన అనేది కేవలం దేవునికి మాత్రమే సాధ్యమని.

అతడిలా ప్రార్థించాడు, “యెహోవా, కెరూబుల మధ్యను నివసించుచున్న ఇశ్రాయేలీయుల దేవా, భూమ్యాకాశములను కలుగజేసిన అద్వితీయ దేవా, నీవు లోకమందున్న సకల రాజ్యములకు దేవుడవై యున్నావు” (15, 16 వచనాలు). కెరూబూలు అని అంటున్నాడంటె దేవుని దూతలని అతని భావం. ఎప్పుడైతే ఆదాము హవ్వలు పాపం చేశారో అప్పుడు ఈలాంటి జీవులను దేవుడు ఏదేను వనమునకు తూర్పు దిశగా కాపలాపెట్టినాడు, అంటే పాపం చేసే ఈ జీవులు తిరిగి తోటలో ప్రవేశించకుండునట్లు (ఆదికాండము 3:24). ఈ కెరూబులు నిబంధన మందసం కరుణా పీఠము మీద నిల్పబడి దేవుడు ప్రధాన యాజకుని కలుసుకునే స్థలాన్ని గుర్తు చేస్తున్నాయి (నిర్గమకాండము 25:19-22). కెరూబులు పరిచయం చేయబడడం యెషయాలో యిదొక్కసారే కాని సెరూపులు 6:2-6లో చెప్పబడినవి.

17వ వచనంలో హిజ్కియా దేవునితో చేసిన విన్నపము మొదలవుతుంది. ఇక్కడ ఈ మాట ఐదుసార్లు ప్రస్తావించబడి “చెవియొగ్గి వినుము.” “వినుము,” “నీ కళ్ళుతెరువుము,” “చూడుము.” సన్హెరీబు మాటలన్నియు వినుము. అష్షూరు రాజు “జీవముగల దేవునికి” వ్యతిరేకంగా మాట్లాడుచున్నాడో జాగ్రత్తగా వినవలసిందిగా హిజ్కియా ప్రభువును కోరియున్నాడు. 14 మరియు 17 వచనాల్లో దేవుడొక్కడే అన్న సంగతిని హిజ్కియా ఎంతో స్పష్టముగా చూపుచున్నాడు.

ఏ దేశములైతే యితర దేవుళ్ళను పూజిస్తారో వారంతా వారి వారి విగ్రహాలతో సహా పూర్తిగా నాశనమవుతారు (వచనాలు 18, 19). ఈ విగ్రహారాధన పాపాన్ని గురించి యెషయా 45:9-17లో పూర్తిగా వివరిస్తున్నాడు.

విమోచన కొరకైన విజ్ఞాపనతో హిజ్కియా ప్రార్థన నిండుకొనియున్నది (20 వచనం). ఈ ప్రార్థన అతడు కేవలం ప్రజల మంచితనం పరిశుద్ధత మీద ఆధారపడలేదు గాని దేవుని ఘనతమీదనే ఆధారపడియున్నది. Homer Haileyగారిలా అంటున్నారు, “యెహోవా ఔన్నత్యాన్ని, సృష్టి అంతటి మీదను, పరలోక జీవులందరిలోను ఆయన ఘనుడైయున్నాడని ప్రచురపరచడానికే ఈ ప్రార్థన చేయబడింది. ఆయన దైవత్వాన్ని నిత్యత్వాన్ని లోకం గుర్తించుట కొరకే చేయబడినది. ఈ పరీక్ష సమయంలో, ప్రజలైనా రాజైనా వారి రక్షణ కోసం ఆధారపడి ఆయనే సహాయం చేయగలడన్న నమ్మకంతో ఉండాలి అన్న వాస్తవంగా వుంది.”[10]

### ప్రభువు యొక్క రెండవ అభయం: “అంతా నా స్వాధీనంలోనేవుంది” (37:21-32)

### సన్హెరీబుకు వ్యతిరేకంగా దేవుని సందేశం (37:21-29)

> అంతట ఆమోజు కుమారుడైన యెషయా హిజ్కియా యొద్దకు ఈ వర్తమానము పంపెను – ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చునదేమనగా – అష్షూరురాజైన సన్హెరీబు విషయమందు నీవు నా యెదుట ప్రార్థన చేసితివే. అతనిగూర్చి యెహోవా సెలవిచ్చుమాట ఏదనగా – సీయోను కుమారియైన కన్యక నిన్ను దూషణ చేయుచున్నది
>
> ఆమె నిన్ను అపహాస్యము చేయుచున్నది
> యెరూషలేము కుమారి నిన్ను చూచి తల ఊచుచున్నది.
> నీవు ఎవరిని తిరస్కరించితివి? ఎవరిని దూషించితివి?
> నీవు గర్వించి యెవరిని భయపెట్టితివి?
> ఇశ్రాయేలీయుల పరిశుద్ధదేవునినే గదా?
> నీ దూతలచేత యెహోవాను తిరస్కరించి నీ వీలాగు పలికితివి
> నా రథముల సముదాయముతో నేను పర్వత శిఖరముల మీదికిని
> లెబానోను పార్శ్వములకును ఎక్కియున్నాను
> ఎత్తుగల దాని దేవదారు వృక్షములను
> శ్రేష్ఠమైన సరళవృక్షములను నరికివేసియున్నాను
> వాని దూరపు సరిహద్దులలోనున్న సత్రములలోనికిని
> కర్మెలు ఫలవంతములగు క్షేత్రమైన అడవిలోనికిని ప్రవేశించియున్నాను.
> నేను త్రవ్వి నీళ్లు పానముచేసియున్నాను.
> నా అరకాలిచేత నేను దిట్టమైన స్థలముల నదుల నన్నిటిని ఎండిపోచేసియున్నాను.
> నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియు

పురాతన కాలమందే దీని నిర్ణయించితిననియు నీకు వినబడలేదా?
ప్రాకారములుగల పట్టణములను నీవు పాడు దిబ్బలుగా చేయుట నా వలననే సంభవించినది.
కాబట్టి వాటి కాపురస్థులు బలహీనులై జడిసిరి.
విశ్రాంతినొంది పొలములోని గడ్డివలెను
కాడవేయని చేలవలెను అయిరి.
నీవు కూర్చుండుటయు బయలువెళ్లుటయు
లోపలికి వచ్చుటయు నామీదవేయు రంకెలును నాకు తెలిసేయున్నవి.
నామీద నీవు వేయు రంకెలును
నీవు చేసిన కలహమును నా చెవులలో జొచ్చెను
నా గాలము నీ ముక్కునకు తగిలించెదను
నా కళ్లెము నీ నోటలో పెట్టి నిన్ను మళ్లించెదను
నీవు వచ్చిన మార్గముననే నిన్ను మళ్లించెదను.

తన సేవకుడైన యెషయా ద్వారా హిజ్కియా ప్రార్థనకు దేవుడు జవాబిచ్చాడు (21 వచనం). 2 రాజుల గ్రంథంలో దీనికి సమాంతరమైన వాక్య భాగం "అష్షూరు రాజైన సన్హెరీబు విషయమందు నీవు నాయెదుట చేసిన ప్రార్థన *నేను అంగీకరించియున్నాను*" (19:20బి; నొక్కి చెప్పింది నాది). దేవుడు తన ప్రజల ప్రార్థనలను ఆలకించి జవాబునిస్తాడు.

దేవుని శక్తి, అక్కడ పరిస్థితి తారుమారయింది (22 వచనం). "సీయోను కుమారుయైన కన్యక" యెరూషలేము కుమార్తె ఈమె సన్హెరీబును తూలనాడడం, మరియు ఎగతాలిచేస్తుంది, సీదోను మరియు బబులోను కన్యకలైన కుమార్తెలను గురించి తరచు యెషయా ప్రస్తావిస్తున్నాడు (23:12; 47:1). ఇది పరిశుద్ధత గురించి వివరణ మాత్రమే కాదు; గాని బబులోను సీదోనువారు తమతమ పట్టణాలను పట్టుకొనడంవల్ల ఏమి చల్లించలేదు అని.

ఇక్కడ రాజకీయమైన విధానం ప్రశ్నలమయంగా తయారైంది. అష్షూరు దూత (ప్రతినిధి)తో ప్రభువు యిలా అంటున్నాడు, అతడు ఆ పట్టణాన్ని మాత్రమే "దూషించడం" మాత్రమే కాదు – "ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిసైతం!" దూషణపాలుచేశాడు అని అంటున్నాడు (23 వచనం; చూడు 1:4).

24 మరియు 25 వచనాలు రాజైన సన్హెరీబు యొక్క వ్యర్థమైన అతిశయం గురించి వివరిస్తున్నాడు. అతని యొక్క అతశయమేమంటే, పెద్ద పెద్ద ప్రాకారాలు, చక్కని అడవులు గాని, బావులుగాని, నదులుగాని తన విజయానికి అడ్డురావని. ఏదిఎలావున్నా ఈ అష్షూరీయుల రాజు దైవ చిత్తాన్ని అనుకోకుండగానే నెరవేరుస్తున్నాడని దేవుడు అతనికి తెలియజేశాడు (చూడు 10:5-7). "నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియు పురాతన కాలమందే దీని నిర్ణయించితననియు వినబడలేదా? ... (26ఎ వచనం). అది సన్హెరీబు శక్తి సామర్థ్యాలు గావుగాని కేవలం దేవుని శక్తిద్వారానే దేశాలు లొంగదీసుకోబడ్డాయి."

దేవుడు దేన్నయితే ఉద్దేశించాడో అదే జరుగుతుంది. రక్షణకై ఎన్ని ప్రాకారాలు నిర్మించినా ఎంత గొప్ప యుద్ధ వీరులు ఎదురైనా ఎవరు కూడ సన్హెరీబును ఎదిరించలేరు. ఎందుచేతనంటే, అతడు దేవుని ప్రణాళికల్లో ఒకడుగాయున్నాడు కాబట్టి. అందుచేత పట్టణములు నాశనం చేయబడతాయి. పట్టణాలు, పొలాల్లో పంట పూర్తిగా తుడిచిపెట్ట బడునట్లుంటాయి, లేక ఇండ్లమీదనున్న గడ్డి సైతం ఎండ తీక్షణానికి ఎండిపోయినట్లుంటుంది (26బి, 27 వచనాలు).

అవిధేయతవల్ల గొప్ప శిక్ష దిగివస్తుందిని, ఇశ్రాయేలు ప్రజలకు మోషే ఖండింతంగా చెప్పినాడు:

> నీకు సర్వసమృద్ధికలిగియుండియు నీవు సంతోషముతోను హృదయానందముతోను నీ దేవుడైన యెహోవాకు నీవు దాసుడవు కాలేదు. గనుక ఆకలి దప్పులతోను వస్త్రహీనతతోను అన్ని లోపములతోను యెహోవా నీమీదికి రప్పించు నీ శత్రువులకు దాసుడనగుదువు. వారు నిన్ను నశింపజేయువరకు నీ మెడమీద ఇనుపకాడి యుంచుదురు.
>
> యెహోవా దూరమైయున్న భూదిగంతమునుండి ఒక జనమును, అనగా నీకు రాని భాష కలిగిన జనమును, క్రూరముఖము కలిగి వృద్ధులను యౌవనస్థులను కటాక్షింపని జనమును గద్ద యెగిరివచ్చునట్లు నీమీదికి రప్పించును (ద్వితీయోపదేశకాండము 28:47-50).

దేవునినుండి ఏదియు దాచబడలేదు (28 వచనం). ఇప్పుడు అష్షూరు రాజు గర్వము అణచబడును. యెరూషలేమును గూర్చి దేవుడు ప్రకటించినది జరుగకుండ యితడు అడ్డుకొనలేది సుమా (29 వచనం).

### ప్రభువు యొక్క సూచన (37:30-32)

> మరియు యెషయా చెప్పినదేమనగా - హిజ్కియా, నీకిదే సూచనయగును. ఈ సంవత్సరమందు దాని అంతట అదే పండు ధాన్యమును, రెండవ సంవత్సరమందు దాని నుండి కలుగు ధాన్యమును మీరు భుజింతురు. మూడవ సంవత్సరమున మీరు విత్తనము విత్తి చేలు కోయుదురు; ద్రాక్షతోటలు వాటి వాటిఫలము అనుభవించుదురు. యూదా వంశములో తప్పించుకొనిన శేషము ఇంకను క్రిందికి వేరు తన్ని మీదికి ఎదిగి ఫలించును. శేషించు వారు యెరూషలేములోనుండి బయలుదేరుదురు; తప్పించుకొనినవారు సీయోను కొండలోనుండి బయలుదేరుదురు; సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తి దీని నెరవేర్చును.

మూడు సంవత్సరాల్లో వ్యవసాయం సంబంధమైన పనులు (విత్తడం, కోయడం) పునరుద్ధరించబడడం వాటి ఫలములను వారు భుజించడం జరుగుతుందని దేవుడు వాగ్దానం చేశాడు. క్రీ.పూ. 701లో దండయాత్ర తర్వాత "మిలిగిన శేషజనము వాటి ఫలములను భుజించుదురు" (31 వచనం) అనేది శ్రమలకోర్చిన యూదా ప్రజానీకం తిరిగి పునర్నిర్మాణం చేయుచు వారి పట్టణాలను నిల్పుకుంటారు.

"సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తి దీని నెరవేర్చును" (32 వచనం) అంటూ ఘంటాపదంగా చెబుతున్నాడు యెషయా. మెస్సీయా రాకతో ఇంతకంటె యింకా శ్రేష్ఠమైన విమోచన ఆత్మీయ రాజ్యములో సంభవింపనున్నది (9:7). ఇదంతా ప్రభువు యొక్క ఆసక్తిద్వారా జరుగనైయుంది. దేవుడు తనకోసం తన ప్రజలను ప్రత్యేకించి భద్రపరచుకుంటాడు అన్న వాస్తవాన్ని బట్టి మనలు మనం ఈనాడు ఆదరించుకుందాం.

## అష్షూరు పై దేవుని విజయం (37:33-38)

### దేవుడు యెరూషలేమును కాపాడుట (37:33-35)

> కాబట్టి అష్షూరురాజునుగూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా - అతడు ఈ పట్టణములోనికి

రాదు; దానిమీద ఒక బాణమైన ప్రయోగింపదు; ఒక కేడెమునైన దానికి కనుపరచదు; దానియెదుట ముట్టడి దిబ్బ కట్టదు. ఈ పట్టణము లోపలికి రాక తాను వచ్చిన మార్గముననే అతడు తిరిగి పోవును; ఇదే యెహోవా వాక్కు. నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును.

యెరూషలేము ప్రజలను విడిచి పెట్టబడతారని హిజ్కియాకు దేవుడు అభయమిచ్చాడు. యుద్ధాయుధాలెలాంటివంటే - బాణము, కేడెములు లేదా ముట్టడి దిబ్బలు - యివన్ని పట్టణం మీద ప్రయోగింపబడవు (33 వచనం). కాని అష్షూరు రాజు తాను వచ్చిన మార్గముననే తిరిగి వెళ్ళతారు (34 వచనం).

ఈ పట్టణమును గూర్చి ప్రభువేమంటున్నాడంటే, ఆ పట్టణం కేవలం దాని నీతిని బట్టి విడిచిపెట్ట బడడం లేదుగాని, "నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును" (35 వచనం). అంటే "యూదా యొక్క ప్రత్యేకతను బట్టి కాదు ఆయన తన నామ ఘనత నిమిత్తము మరియు దావీదుతో తన మహిమార్థమై చేసిన ఒడంబడికనుబట్టి (2 సమూయేలు 7:12-16) దేవుడు దావీదు నిమిత్తం తన ప్రజలను దావీదు సంబంధితుడని హిజ్కియాను కూడ కనుమరుగు కాకుండ కాపాడుచున్నాడు."[11]

### అష్షూరు యొక్క నాశనం (37:36-38)

అంతట యెహోవా దూత బయలుదేరి అష్షూరువారి దండుపేటలో లక్ష యెనుబదియైదు వేలమందిని మొత్తెను; ఉదయమున జనులు లేవగా వారందరును మృత కళేబరములుగా ఉండిరి. అష్షూరురాజైన సన్హెరీబు తిరిగిపోయి నీనెవె పట్టణమునకు వచ్చి నివసించిన తరువాత అతడు నిస్రోకు అను తన దేవత మందిరమందు మ్రొక్కుచుండగా అతని కుమారులైన అద్రమ్మెలెకును షెరెజెరును ఖడ్గముతో అతని చంపి అరారాతుదేశములోనికి తప్పించుకొనిపోయిరి. అప్పుడు అతని కుమారుడైన ఎసర్హద్దోను అతనికి మారుగా రాజాయెను.

అష్షూరువారు దండు పేటలో ఉన్నప్పుడే 185,000 మందిని మొత్తినాడు (36 వచనం). 2 రాజులు 19:35లో "ఆ రాత్రియే" దేవుని న్యాయం సంభవించింది అని చెప్పబడింది. ఇది ఏవిధంగా కూడ వివరించబడలేని అద్భుతమైన సంఘటనయైయున్నది. ఇక్కడ హెబ్రీ వ్రాత ప్రతుల ప్రకారం "మొత్తుట" (*nakah*) అనగా "రోగముతో మొత్తడం" అని అర్థం. అంటే దేవుని శిక్షావిధానం ఎలా అమలు జరుపబడుతుందో తెలియదు, తెల్పబడలేదుగాని, దాని ఫలితాలను మాత్రమే చూడగల్గుచున్నాము.

సన్హెరీబు నీనెవెకు తిరిగివచ్చిన ఇరువది సంవత్సరాల తర్వాత వధింపబడినాడు (37, 38 వచనాలు). బబులోను వృత్తాంత గ్రంథాల్లో అతడెలా వధించబడినాడో చెప్పబడిందిగాని దీనికి కారకులెవరో వారిపేర్లు యివ్వబడలేదు.

దేవుని నమ్ముకొనుటలో ఎంత మేలో యెషయా చూపిస్తున్నాడు. ఆయన హిజ్కియాను, యెరూషలేమును కాపాడినాడు, మరియు అష్షూరీయులను వారి రాజును సైతం ఆయన శిక్షించాడు.

సూచనలు

[1]"హెబ్రీ వృత్తాంతాలలో సమస్య ఉన్నట్లు" Edwin R. Thiele కనుగొన్నాడు. హిజ్కియా పరిపాలన గురించి అతడు క్రీ.పూ. 716/15 అని అన్నాడు. (Edwin R. Thiele, *The Mysterious Numbers of the Hebrew Kings* [London: Paternoster Press, 1965], 118, 132, 156.) [2]James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. (Princeton: Princeton University Press, 1969), 288. [3]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 460. [4]*Batach* అనే పదం 4, 5, 6, 7 మరియు 9 వచనాలలో వాడబడింది, "నమ్మకం," "విశ్వాసం" మరియు "ఆధారపడుట" అని తర్జుమా చేయబడింది. [5]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 636. [6]Ibid., 637. [7]Ibid., 642. [8]యెషయా 8:13; 11:2, 3; 33:6. [9]ఈ రాజుయొక్క అపజయాన్ని సన్హెరీబు వ్రాసివుంచాడు. (James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. [Princeton: Princeton University Press, 1969], 287-88.) [10]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 309.

[11]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 160.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ విశ్వాసులు శోధింపబడినప్పుడు ❖❖❖
### (36వ అధ్యాయం)

హిజ్కియా యొక్క పరిసాలనలో పధ్నాలుగువ సంవత్సరాలు సన్హెరీబు యూదాను దండెత్తి, ప్రాకారముగల నలబై రెండు పట్టణాలను హస్తగతం చేసుకున్నాడు. యెరూషలేమును వశపరచుకోవడానికి లాకీషునుండి రబ్షాకేను పంపించాడు. అతడు అక్కడకు చేరిన పిదప పట్టణం బైట నిలిచి, యెరూషలేంలోని పరిపాలనా అధికార ప్రతినిధులైన ముగ్గురితో సంప్రదింపులు చేశాడు వారిపేర్లు ఎల్యాకీము, షెబ్నా, యోవాహు అనువారు.

వాస్తవానికి యూదా బహు చిన్న రాష్ట్రము, రెండువేల అశ్వములను అధిరోహించగల సమర్థులైనవారు ఏ కొద్దిమంది మాత్రమేయున్నారు. అయినప్పటికి శక్తివంతమైన అష్షూరు సైన్యాన్ని ఎదుర్కొనడానికి సన్నద్ధులైనారు. వారెలా విజయంపొందాలని ఆశిస్తున్నారో అని రబ్షాకే వారినడిగాడు. "మీరేం చూసుకొని యూద్ధానికి దిగుతున్నారు. మీ రక్షణకోసం ఎవరిని నమ్ముకొని నా మీద తిరుగుబాటు చేయుచున్నారు?" అంటూ ఎగతాళిగా అడిగాడు. ఇంకా యిలా అన్నాడు, "నిజంగా మీరు ఐగుప్తుమీద ఆధారపడడం లేదుగదా! ఎందుకంటే ఐగుప్తు నలిగిన రెల్లువంటిది." అంతే కాదు యింకా యిలా అన్నాడు, "మీరు మీ ప్రాణాలు కాపాడుకొనేందుకు యెహోవాను నమ్ముకుంటున్నారా?" ఇంకా రబ్షాకే యిలా అన్నాడు, "మేము మీ దేవుని ద్వారానే పంపబడియున్నాము ఆయనే యెహోవా మేము యిక్కడకు వచ్చి మిమ్ములన్ని నాశనం చేయడానికి మమ్మల్ని పంపినవాడు ఆ దేవుడే సుమా."

ఆ దేవుడున్న ప్రజలంతా రబ్షాకే అంటున్న మాటలు వినకూడదని భావించిన ప్రతినిధులు

అతడు సామాన్యంగా ప్రజలు మాట్లాడే భాషకాకుండ అరామి భాషలోనే మాట్లడాలని కోరినారు. అందుకు వాడంగీకరింపక అందరూ బాగా వినాలని మరి పెద్దగా అరచి చెప్పాడు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవుడే వారిని కాపాడతాడంటూ ప్రజలను హిజ్కియా తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నాడు. వారంతా అష్షూరుకు లొంగిపోతేనే బ్రదుకుతారని ఖండితంగా చెబుతున్నాడు. వారు గనుక అలా లొంగిపోయినట్లయితే వారందరిని మంచి దేశానికి తీసుకెళతానని, వారికి అన్ని అవసరాలు, అనుకూలతలు మంచి జీవన పరిస్థితులు లభిస్తాయని కూడ చెప్పియున్నాడు. అంతేగాక గతంలో అష్షూరీయులు ఎన్ని విజయాలు సాధించారో వివరించాడు. వారు ఒక దేవుని తర్వాత మరో దేవుణ్ణి ఎలాఓడించారో చూపించారు. అంటే అతని అంతరార్థం ఏమంటే యెహోవా దేవుని సైతం ఓడించగల సత్తా తనకుందని విర్రవీగడం.

వీక్షిస్తున్న ప్రజలంతా నోటిమీద వేలేసుకొని నిశ్చేష్టులైనారు. రబ్షాకే మాత్రం మహా ధీమాతో నిల్చుండిపోయాడు. యెరూషలేం అధికార ప్రతినిధులు ముగ్గురు ఎక్కడలేని కోపంతో తమ బట్టలు చింపుకొని జరిగిందాన్నంతటిని హిజ్కియాకు చెప్పడానికి వెళ్ళిపోయారు.

యెరూషలేం వాసులకదొక నిశా (చీకటి) దినం. ఇక వాళ్ళు నిర్ణయించుకునే దినం ఆసన్నమైనది. వారు యెహోవాను నమ్ముకుంటారా లేదా? వాళ్ళు రబ్షాకే మాటలకే కొట్టుకొనిపోతారా లేక దేవుని గురించి వారికి చెప్పబడినదానికి విన్నదానికి నమ్మకంతో కట్టుబడియుంటారా?

జరిగిన ఈ సంఘటన ద్వారా మనం ఏ పాఠం నేర్చుకోగల్గుచున్నాము, అది దేవుని ప్రజల జీవితాల్లో మరియు యెరూషలేము జీవితంలో ఏ పాఠాలు బయల్పడుతున్నాయి?

*మొదటిగా, దైవభక్తిగల వారికి శ్రమలు శిక్షలు తప్పక వస్తాయి.* పౌలు యిలా అంటున్నాడు, "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12). యిలాంటివి సంభవించినప్పుడు మనం ఆశ్చర్యపడనవసరంలేదు, యిలాంటి రావాలనే మనం ఎదురుచూడడమే మన పని అని మనం అనుకోవాలి.

*రెండవదిగా, శిక్ష అనేది బహు కఠినంగా క్రూరంగావుంటుంది.* ఇది అనేక రకాలుగా వస్తుంది, కించపర్చబడవచ్చు, హేళన చేయవచ్చు, బహు హీనంగా చూడవచ్చు, మనం నమ్మింది, ఊహించుకున్నది ఒకటైతే మరేదో వేరేది సంభవించవచ్చు. అది పదిమందిలో మనకున్న పరమ ప్రతిష్ఠలను మంటల్లోగలిపేదిగా ఉండవచ్చు. చివరకు మన ప్రాణాలకే ముప్పువాటిల్లవచ్చు. రబ్షాకే అనాదా ప్రజలను బహిరంగంగా కించపరచాడు. వాళ్ళను చెఱకు గురిచేస్తానంటు భయం పెట్టడం, వాళ్ళు పూర్తిగా లొంగిపోవాలనిలి భయపెట్టినాడు.

*మూడవదిగా, శిక్ష ఎంత భయంకరంగా ఉంటుందంటే తప్పించుకోవడానికి పరుగెత్తి తలవంచుకోడానికి కూడ వీలుగానిదిగా ఉంటుంది.* ఆ ప్రజలు తమ సైన్యంతో ఎదిరించాలని ప్రయత్నించినా కుదరని పని ఎందుకంటే వారి సైన్యం బహు చిన్నది. కొండలకు పారిపోవాలన్నా కుదరనిపని, ఎందుకంటే, యెరూషలేం నాల్గు గోడల మధ్య యిరుక్కొనియున్నారు వారు. ఇక ఈ ముగ్గురు అధికార ప్రతినిధులు సైతం ఏమిచేయలేక తమ బట్టలు చింపుకొని వెళ్ళి ఏమి జరిగిందో అతడేం విన్నాడో హిజ్కియాకు చెప్పక తప్పలేదు.

*నాల్గవదిగా, మనకు వస్తున్న సమస్యల అత్యధికంగా ఉన్నందున, ఈ లోకంలో ఎలాంటి పరిష్కారం లేనంతగా కనుపిస్తుంది.* ఈ ప్రజలకు అంతటి సమస్యలు వచ్చాయి. అలాంటి పరిస్థితుల్లో ఏం తోచలేని స్థితిలోనికెళ్ళినారు. బహుశ నీవిలా అనవచ్చు,

“నేను మంచి పరిస్థితుల్లోయున్నాను, నాకెన్ని సమస్యలొచ్చినా నన్ను నేను రక్షించుకోగల్గే స్థితిలోయున్నాను.” నిజంగానా? ఒక్కసారి పరిస్థితి ఎలావుంటుందంటే కేవలం దేవుడు నీవు మాత్రమేయున్నట్లుంటుంది. అలాంటి సమయాల్లో మనం ఆయన హస్తాల్లో వాలిపోయి ఆయనే మనలను కాపాడే దుద్దుకర్రగా దండంగా ఉండమని కోరతాము.

సరే యిక్కడనుండి మనం ముందుకు సాగుదాం. ఎందుచేతనంటే, ఒక నిగూఢ సత్యం మనం తెలుసుకున్నదేమంటే, దైవికంగా జీవించే ప్రతివారికి శ్రమలు, హింసలు ఎదురౌతాయని మొదటిలో కఠినంగా అనుపిస్తాయిగాని తర్వాత ఆనందభరితంగా పరిస్థితులుంటాయి. చివరికి ఈ లోక సంబంధంగా ఏవిధంగా పరిష్కరించలేదనికూడ తెలుస్తుంది. మనం ఎంతో స్పష్టంగా తెలుసుకోవలసిన విషయమేమంటే, అన్ని పరిస్థితులు దేవుని ఆధీనంలోవున్నాయని, ఈ పరమార్థ సత్యాన్ని ముగ్గురు ఈ మాటలు అనుభపూర్వకంగా గ్రహించారు: షద్రకు, మేషాకు, అబేద్నెగో అనువారలు. ఎప్పుడైతే వారు మండుచున్న అగ్ని గుండము, ఎదుర్కొన్నారో, ఎప్పుడైతే ఈ లోక సంబంధమైన పరిష్కార మార్గాలేవియు వారికి లేవని గ్రహించియున్నారో అలాంటప్పుడు వారేమి చేశారు? దేవుని హస్తాల్లో వాలిపోయారు, యిలా అన్నారు,

> షద్రకును, మేషాకును, అబేద్నెగోయు రాజుతో ఈలాగు చెప్పిరి – నెబుకద్నెజరూ, యిందునుగురించి నీకు ప్రత్యుత్తర మియ్యవలెనన్న చింత మాకు లేదు. మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్ని గుండములోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు; మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును; ఒకవేళ ఆయన రక్షింపకపోయినను రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము (దానియేలు 3:16–18).

ఎవరైనా సరే బహు భయంకరమైన హింసలు ఎదుర్కొనే సమయంలో ఖచ్చితంగా యిచ్చే జవాబిదే. మనకు కూడ యిలాంటి సమయాలు ఎదురైనప్పుడు మనం నిమ్మళమైన నెమ్మదిగల మనస్సుతో నిశబ్ద ప్రార్థన చేసుకొనవలసియున్నది. “దేవా నేను నీ దాసుడను, నన్ను నేను నీ హస్తాల్లో ఉంచుకుంటున్నాను. దేవా ఈ పరిస్థితిలో మీరేం చేయగలరో చేయండి. నాకేమి సంభవించినప్పటికి దానిపట్ల నేను స్పందించే విధానం మీకు మహిమ కల్గించునదిగా ఉండును గాక.”

## ❖❖❖ భయానక పరిస్థితుల్లో ప్రార్థించుట ❖❖❖
## (37వ అధ్యాయం)

రబ్షాకేనుండి సన్హెరీబు అధికారినుండి వచ్చిన బెదరింపులను హిజ్కియా విన్నప్పుడు అతడు యెషయా యొద్దకు ఒక కమిటీని పంపించి ఆ సందర్భంలో ఏం చేయాలో తెలుసుకోవలసిందిగా కోరినాడు. యూదాపక్షంగా ప్రార్థించవలసిందిగా యెషయాను వారు కోరినారు. దేశంమీదకి వచ్చిన విపత్తును వారెరిగి, విజ్ఞాపన చేయవలసిందిగా ప్రవక్తను కోరినారు. ఆ విషయం ముందుగానే తనతో మాట్లాడియున్నాడని యెషయా చెప్పినప్పుడు వారు ఆశ్చర్యచకితులైనారు.

అంతలో, రబ్షాకే ఫలితాలను గురించి తెలుపుటకు సన్హెరీబు యొద్దకు వచ్చాడు. ఆ

సందర్భంలో అతడు లిబ్నాలో యుద్ధము చేయుచున్నాడు. సన్హెరీబు యెరూషలేమును త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఉన్నాడు. కావున అతడు హిజ్కియాకు, తానే సర్వశక్తిగలవాడని గర్వించుచూ, దేవుని ప్రజలను దేవుడు మోసగించాడని ఉత్తరం రాశాడు.

ఎంతో కలత చెందుతూ, బరువైన హృదయంతో హిజ్కియా ఆ ఉత్తరాన్ని తీసికొని దేవాలయంలోనికి వెళ్ళి దేవుని ముందు తెరిచినాడు. దేవా వీరి అతిశయాన్ని గమనించావు గదా, దేవా నీ ఒక్కడివే గొప్ప దేవుడవని నిరూపించుకొనుము అని ప్రార్థించాడు. ఈ సందర్భంలో యెహోవా ప్రత్యక్షంగా యెషయాకు బయల్పరచుకున్నాడు. ఆ గీతం యొక్క అర్థం ఎలా వున్నదంటే యెరూషలేము కొల్లగొట్టబడదు దానికి ఎలాంటి నష్టం వాటిల్లదు అని.

అష్షూరు రాజు యెరూషలేం మీదకు రాడు అంటూ దేవుడు వాగ్దానం చేశాడు. ఆయన యిలా అన్నాడు, "కాబట్టి అష్షూరురాజును గూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా అతడు ఈ పట్టణములోనికి రాడు; దానిమీద ఒక బాణమైన ప్రయోగింపడు; ఒక కేడెమునైన దానికి కనుపరచడు; దానియెదుట ముట్టడి దిబ్బ కట్టడు. ఈ పట్టణము లోపలికి రాక తాను వచ్చిన మార్గముననే అతడు తిరిగి పోవును; ఇదే యెహోవా వాక్కు. నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును" (33–35 వచనాలు).

ఇక్కడ యెషయా, హిజ్కియా మరియు ప్రజలు ఏంచేశారో చూస్తే విపత్కర పరిస్థితుల్లో ప్రార్థించడం ఎంత ఆవశ్యమైనదో అన్న విషయాన్ని మనం ఎంతో లోతుగా గ్రహించగలం. లోకమంతా మనపైకి ముంచుకు వచ్చినప్పుడు మనమేలా ప్రార్థిస్తాం? వారి ప్రార్థన మనకొక మాదిరిని చూపిస్తుంది.

*దేవునికి తెలిసియున్న దానిని బట్టి అభినందనతో ప్రార్థించు.* మన బాధలగురించి ప్రార్థనద్వారా చెప్పకముందే ఆయనకు తెలియును. ఈ కమిటీ సభ్యులంతా వెళ్ళి యెషయాకు చెప్పకముందే ఆ ప్రవక్త జరగబోయే విషయాల గురించి దేవుడు తనతో ముందుగా మాట్లాడి నాడని చెప్పినాడు. ఈ సంగతులన్ని జరిగిపోతుండగానే దేవుడు యెరూషలేము పట్టణాన్ని కాపాడుతునేయున్నాడు. అష్షూరీయులు యూదావైపు తమ సేనలను నడిపిస్తున్నప్పుడు కూడ ఆయన చూస్తూనేయున్నాడు. మనము ఆయనను అడుగక ముందే మనకు ఏమి కావాలో ఆయనకు బాగా తెలియును (మత్తయి 6:8).

*దేవుని నమ్మకత మీద, విశ్వాసత మీద పూర్తిగా నమ్మిక కలిగి ప్రార్థన చేయుము.* ఆయన తనవారిని సంరక్షించును ఆయన తన శక్తివంతమైన హస్తాలతో యెరూషలేమును చుట్టివేసియున్నాడు. ఆ విషాదం ముగిసిన తర్వాత అష్షూరీయుల ద్వారా ఒక్క బాణము కూడ వేయబడలేదు. వాక్యభాగమేమి చెబుతుందంటే, "అంతట యెహోవా దూత బయలుదేరి అష్షూరువారి దండుపేటలో లక్ష యెనుబదియైదు వేలమందిని మొత్తెను; ఉదయమున జనులు లేవగా వారందరును మృత కళేబరములుగా ఉండిరి. అష్షూరురాజైన సన్హెరీబు తిరిగిపోయి నీనెవె పట్టణమునకు వచ్చి నివసించెను" (36, 37 వచనాలు). ఆ పట్టణాన్ని కాపాడడంలో దేవుడు తన వాగ్దానాన్ని నిలుపుకొనియున్నాడు.

*దేవుని చిత్తానికి అప్పగించుకొంటూ ప్రార్థించుము.* అసలు దేవుడు ఏంచేయబోవుచున్నాడో అనే సంగతినిగూర్చి యెషయాకుగాని, హిజ్కియాకు గాని చివరకు ప్రజలకు గాని ఏమియు తెలియదు. ఇదంతా జరిగిన తర్వాత ఆయన చేసింది ఎంత గొప్పదో ఆయన చిత్తము

ఎంత ప్రాముఖ్యమైనదో దాని చేయమని దేవుని అడగడం కాదుగాని ఆయన పరిశుద్ధత నీతియుక్తమైన సంపూర్ణమైన చిత్తము మన జీవితాల్లో జరుగునట్లు చేయమని ప్రార్థించాలి. అన్ని పరిస్థితుల్లో సర్వకాల సర్వావస్థలయందు ఆయన చిత్తము నెరవేర్చుకొనుటకు మనం తగిన పాత్రలముగా ఉందుము గాక.

*దేవుని శక్తి సామర్థ్యాలను గుర్తెరిగి మనస్ఫూర్తిగా ప్రార్థించాలి.* అదిఎంత శక్తివంతమైన సైన్యమైనప్పటికి దేవునికి వ్యతిరేకంగా ఒక్క యుద్ధంలోనైనా గెలువలేరు. ఈ సంఘటనలు సంభవిస్తున్నప్పుడు అష్షూరీయులు ప్రపంచాన్ని పరిపాలించారు. భూమిమీద అతిశక్తివంతమైన సైన్యం యెరూషలేమును చుట్టుముట్టింది. కాని వారి పాళెములో ప్రవేశించి తాండవిస్తున్న మరణానికి వారు సిగ్గుతో తలలుదించుకొని మూటముల్లె సర్దుకొని నీనెవేకు తిరుగుముఖం పెట్టారు. దేవుడు ఫలానిది చేయాలనుకొంటె తప్పక చేసితీరుతాడు. ఆయన నోటి ఊపిరిద్వారా లోకాన్ని ఉనికిలోకి తీసుకొని వచ్చాడు. మనిషి యొక్క ఎలాంటి గొప్ప కార్యాలయినా యిట్టే కొట్టి పారవేయగల, పూదివేయగల సమర్థుడాయన.

*ఆయన యొక్క మహిమను మనస్సునవుంచుకొని ప్రార్థించుము.* "యెహోవా, లోకమందున్న నీవే నిజముగా నీవే అద్వితీయ దేవుడవైన యెహోవావని సమస్త జనులు తెలిసికొనునట్లు అతని చేతిలోనుండి మమ్మును రక్షించుము" (20 వచనం). తన దేశం యొక్క అక్కర నిమిత్తం ప్రార్థించే కంటే దేవుని మహిమ లోకానికి కనబర్చాలని ఆశించాడు. ఒక విశ్వాసి గనుక దేవుని మహిమార్థమై జీవించినట్లయితే దేవుడు ఆ వ్యక్తి యొక్క జీవితం అతని గమ్యం గురించి బాధ్యతవహిస్తాడు.

దేవుడు ఎలాంటి మహిమోన్నతమైనవాడో, ఆయన నమ్మకమును గుర్తిస్తూ ఆయనయందు నమ్మకమును కనబర్చుచూ యెషయా, హిజ్కియా మరియు యెరూషలేం ప్రజలు ప్రార్థించారు. దేవుడు వారికి గొప్ప విడుదలను ప్రసాదించాడు. అది పాత నిబంధనలో ఒకమైలు రాయిగా నిలిచింది. ఇవన్నీ కూడ మన మేలుకొరకు మన హెచ్చరిక నిమిత్తం వ్రాయబడినవి. ఎందుకోసమంటే లేఖన భాగాల ద్వారా మనమెంతో ప్రోత్సాహం చెందాలని (రోమీయులకు 15:4). ఒక భయంకరమైన విపత్కర పరిస్థితిలోయున్న యెరూషలేమును ఒక అద్భుతమైన విజయం పొందిన స్థలంగా నిలిచింది. ఇది ఎలా జరిగిందంటే విధేయతా హృదయంతో దేవుని హస్తాల్లో వాలిపోవడంవలన, ఆయన అన్నింటికి సమర్థుడు అని నమ్మినందువలన ఆయన మన ద్వారా ఒక విజయాన్ని సాధించగల్గియున్నాడు. అందుచేత మన జీవితాల్లో జీవిత ప్రయాణంలో సత్యాన్ని మన హృదయాల్లో నింపుకొని మన అనుదిన జీవితంలో అనుభవించుచూ ముందుకు సాగుదాము.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ యెరూషలేము నిమిత్తం దేవుని యొక్క విజయం ❖❖❖
### (37:36)

యూదాలోని ఒక గొప్ప పట్టణం లాకీషు, యిది అష్షూరు రాజు పరిపాలనా

కేంద్రంగా నిలిచింది. అతడు దండెత్తి పట్టుకున్న పట్టణమిదే. ఏదిఎలావున్నా అష్షూరీయులు యెరూషలేంను మాత్రం పట్టుకోలేదు, ఎందుకంటే, “యెహోవా దూత బయలుదేరి అష్షూరువారి దండుపేటలో లక్ష యెనుబదియైదు వేలమందిని మొత్తెను; ఉదయమున జనులు లేవగా వారందరును మృత కళేబరములుగా ఉండిరి” (36 వచనం). సన్హెరీబు పారిపోయాడు, అప్పటినుండి యూదాకు అష్షూరీయులనుండి ఎలాంటి భయంలేదు.

యూదా అష్షూరు బారినుండి తప్పించుకున్నది. కాని క్రీ.పూ. 722 సంవత్సరంలో ఇశ్రాయేలు యొక్క ఉత్తర భాగాన్ని అష్షూరీయులు నాశనం చేశారు. తర్వాత దక్షిణ రాజ్యాన్ని శక్తిగల సైన్యం బబులోనును జయించింది. క్రీ.పూ. 586లో బబులోను యెరూషలేమును నాశనం చేసింది. ఇది యెషయా తర్వాత వంద సంవత్సరాల తర్వాత జరిగింది.